క్లుప్తంగా

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన అవసరం

పీసీపల్లి: కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మారెళ్ల గ్రామ పంచాయతీలో ప్రజలకు వికసిత్ భారత్‌పై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, పథకాలు అందక మిగిలిపోయిన లబ్ధిదారులను గుర్తించి నమోదు చేయడం ద్వారా పథకాలు లబ్ధి పొందవచ్చన్నారు. మండల స్థాయి అధికారులు, సర్పంచ్ వెంకట్రావ్ పాల్గొన్నారు.

రైతులు ఈ కేవైసీ చేయించాలి

పీసీపల్లి: రైతులు పండించిన ప్రతి పంటను ఈ క్రాప్ చేయించుకోవాలని వ్యవసాయాధికారి వెంకటస్వామి తెలిపారు. మండల పరిధిలోని పెదఅలవలపాడు ఆర్‌బీకేలో జరుగుతున్న ఈ కేవైసీని తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రబీ 2023 ఈ క్రాప్ బుకింగ్‌ను 1469 మంది రైతులు 4300 ఎకరాలు గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా చేయించారని, వీరు ఈకై వేసీ కూడా చేయించాలన్నారు. ఈ క్రాప్ చేయించడం ద్వారా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందుతుందన్నారు.

పిచ్చికుక్క దాడిలో ఐదుగురికి గాయాలు

హనుమంతునిపాడు: మండలంలోని హాజీపురంలో పిచ్చి కుక్క దాడిలో ఐదుగురికి గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన గాయం వెంకటేశ్వరెడ్డి, బొబ్బిల లక్ష్మమ్మ, చింతలచెరువు గాలెయ్యతో పాటు మరో ఇద్దరిని పిచ్చికుక్క దాడి చేసి గాయాలు చేసింది. గ్రామస్తులు కర్రతో పిచ్చికుక్కను వెంటాడి చంపినట్లు తెలిపారు. పిచ్చికుక్క దాడిలో గాయపడిన బాధితులను కనిగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

విద్యుత్ శాఖాధికారుల దాడులు

హనుమంతునిపాడు: మండలంలోని నాలుగు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం ప్రత్యేక విజిలెన్స్ విద్యుత్ కనెక్షన్ల అధికారులు దాడులు నిర్వహించారు. తిమ్మారెడ్డిపల్లి, గాయంవారిపల్లి, సీతారాంపురం, నందనవనం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వ్యవసాయ కనెక్షన్లు, గృహ కనెక్షన్లపై దాడులు చేశారు. వారిలో 10 దొంగ కనెక్షన్లు, 19 అదనపు లోడు వాడుతున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేశారు. వారిపై కేసులు నమోదు చేసి రూ.92,500 అపరాధ రుసుం విధించినట్లు తనిఖీ బృందం అధికారి ఆర్ ఉమాకాంత్ తెలిపారు. తనిఖీల్లో డీఈలు హరిబాబు, దినకర్‌బాబు, మణికంఠ, శ్రీనివాసరావు, ఏఈలు పాల్గొన్నారు.

ముగ్గురు జూదరుల అరెస్టు

హనుమంతునిపాడు: మండల పరిధిలోని వేములపాడు పొలాల్లో పేకాట ఆడుతున్న వారిపై హనుమంతునిపాడు పోలీసులు దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేశారు. పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సైతో కలిసి సిబ్బంది దాడి చేసి ముగ్గురిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుంచి రూ.5,020 నగదు స్వాధీనం చేసుకున్నారు. సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో పేకాట ఆడినా, కోడి పందేలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజా నాడి తెలిసిన నేత సీఎం జగన్


వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్


సింగరాయకొండలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

- వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్

సింగరాయకొండ: ప్రజా సంకల్ప యాత్ర ద్వారా ప్రజల నాడి తెలుసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మంచి మనిషి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ప్రజా సంకల్ప యాత్రకు ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలోని సుందర్‌నగర్ ఎస్సీ కాలనీలో తాటిపర్తి నివాసం సమీపంలో వైఎస్సార్ విగ్రహం వద్ద మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజాసంకల్ప యాత్రలో ప్రజల సమస్యలను తెలుసుకున్న వైఎస్ జగన్ అమ్మ ఒడి, రైతు భరోసా, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, జగనన్న తోడు, విద్యా, వసతి దీవెన పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. నాడు–నేడుతో పాఠశాలల రూపురేఖలు మార్చి, ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టారన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మితే నట్టేట ముంచుతాడని చెప్పారు. రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ సీపీ అఖండ మెజారిటీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్ విగ్రహానికి తాటిపర్తి చంద్రశేఖర్, వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ షేక్ లియాఖత్, ఇండ్ల సుజాత, తన్నీరు భారతి, జాన్‌కిషోర్, ఆదాం, అనిల్, సునీల్, నవళం కోటేశ్వరరావు, స్వాములు పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండల కేంద్రంలోని కందుకూరు రోడ్డు సెంటర్‌లో వైఎస్సార్ సీపీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాసంకల్ప యాత్రలో గుర్తించిన సమస్యలను జగనన్న పరిష్కరించారని పేర్కొన్నారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా జిల్లా మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ కరీంబాషా, జిల్లా బీసీ సెల్ సెక్రటరీ షేక్ సుల్తాన్, మాజీ ఎంపీటీసీలు షేక్ సలీంబాషా, షేక్ సలీం, మాజీ సర్పంచ్ పీవీరెడ్డి, షేక్ అల్లాఉద్దీన్, పిట్టా బ్రహ్మయ్య, భాగ్యమ్మ, ముళ్లపూడి సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జరుగుమల్లి: మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిన్నిక శ్రీనివాసరావు, మండల జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, మండల కన్వీనర్ బత్తిన మనోహర్, నాయకులు దుంపా అనిల్‌కుమార్‌రెడ్డి, సర్పంచి కసుకుర్తి పున్నారావు, కొమ్మాలపాటి మధు, చుండి శ్రీనివాసరావు, కొండూరి ప్రశాంతరెడ్డి, దగ్గుమాటి హనుమారెడిడ్డ, దగ్గుమాటి సుబ్బారెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్పయాత్ర చారిత్రాత్మకం

కనిగిరి రూరల్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర చారిత్రాత్మక, రాజకీయ ఘట్టమని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్ అన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్రకు ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక వైఎస్సార్ భవన్‌లో దివంగత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కేక్‌ను కట్ చేశారు. అనంతరం పార్టీ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్రలో అనుభవంతో మేనిఫెస్టోలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు చెప్పారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజారంజక పాలన దేశంలోనే ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, జి.ధనుంజయ్, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సుజాతరెడ్డి, జేసీఎస్ పట్టణ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు యాదవ్, కౌన్సిలర్లు, ఇతర నేతలు పాల్గొన్నారు. పాల్గొన్నారు.


జరుగుమల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్, ఇతర నేతలు

13న మండలస్థాయి ముగ్గుల పోటీలు


మాట్లాడుతున్న పార్టీ మండల అధ్యక్షుడు హుసేన్‌రెడ్డి

పామూరు: సంక్రాంతిని పురస్కరించుకొని వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఈ నెల 13న స్థానిక ఆర్ అండ్‌బీ కార్యాలయ ప్రాంగణంలో మండలస్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీలు 13వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న వారు 12వ తేదీ లోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి టీవీ, ద్వితీయ బహుమతి ఫ్రిజ్, తృతీయ బహుమతి గ్రైండర్, నాల్గవ బహుమతి మిక్సీ, ఐదో బహుమతి డ్రెస్సింగ్ టేబుల్ పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే చీరలు పంపిణీ చేస్తారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, కో ఆప్షన్ నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జె.గోవిందయ్య, ఎంపీటీసీ అబ్దుల్, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, శ్రీరాం శ్రీను, సలీం, ఎలికా అచ్చయ్య, సూరిపోగు మాల్యాద్రి, ప్రహ్లాద పాల్గొన్నారు.

పొగాకులో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి


టంగుటూరులో పొగాకు తోటలను పరిశీలిస్తున్న క్షేత్ర మిత్ర బృందం


కొండపి మండలంలో రైతులకు సూచనలిస్తున్న పొగాకు బోర్డు అధికారులు

టంగుటూరు: పొగాకులో సస్యరక్షణ చర్యలతో పాటు రెండుసార్లు అంతరసేద్యం చేస్తే మంచి దిగుబడి పొందవచ్చని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు సూచించారు. ఒంగోలు పొగాకు బోర్డు ప్రాంతీయ కార్యాలయం, టంగుటూరు వేలం కేంద్రం ఆధ్వర్యంలో పొగాకు కంపెనీల ప్రతినిధులతో కలిసి క్షేత్ర మిత్ర బృందంగా ఏర్పడి స్థానిక వేలం కేంద్రం పరిధిలోని కె.ఉప్పలపాడు, పాలేటిపాడు, తూమాడు, కాకుటూరివారిపాలెం, జమ్ములపాలెం గ్రామాలల్లో తుఫాను తర్వాత పొగాకు తోటల స్థితిగతులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు జీపీఐ కంపెనీ నీటిలో కరిగించే ఎరువులను 50 శాతం రాయితీతో 19:19:19, 13:0: 45, 0:0: 50 ఒక ఎకరానికి 1 కేజీ ఒక రైతుకు ఏడు ఎకరాలకు గరిష్ఠంగా అందిస్తారన్నారు. కార్యక్రమంలో ఎస్జీఓలు సిద్ధరాజు, వెంకట్రావు, కంపెనీల ప్రతినిధులు, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): పొగాకు సాగులో సస్యరక్షణ చర్యలు పాటించి నాణ్యమైన దిగుబడి సాధించవచ్చని పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ రైతులకు సూచించారు. కొండపి మండలంలో మంగళవారం గుర్రప్పడియ, అనకర్లపూడి, నెన్నూరుపాడు, రామాయపాలెం, చవటపాలెం, పెల్లూరు గ్రామాల్లో బోర్డు వేలం నిర్వహణాధికారి సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో పొగాకు క్షేత్ర మిత్ర బృందం పర్యటించి రైతులకు తగిన సూచనలు చేసింది. మిత్ర బృందం సభ్యులు పొగాకు లో చీడపీడల నివారణ, తెగుళ్ల నివారణ, పురుగు మందుల వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, క్యూరింగ్ లో మెళుకువలు వివరించారు. పొగాకు కంపెనీ మేనేజర్లు జి.వెంకటరావు, డీవీ రావు, రామాంజనేయులు, ఎం.శ్రీనివాసరావు, యు.శ్రీనివాసరావు, బోర్డు అధికారులు జి.సిద్ధరాజు, టి.సాయికుమార్, మోతిలాల్, కొండలు పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యం పెంపొందించుకోవాలి


ఆడుదాం ఆంధ్రా ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

పొన్నలూరు: గ్రామీణ ప్రాంత యువతీ, యువకులు క్రీడా నైపుణ్యం పెంపొందించుకోవాలని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పొన్నలూరులో మంగళవారం మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సచివాలయ స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీల్లో ప్రతిభ చూపిన 150 మంది క్రీడాకారులను మండల స్థాయి ఆటల పోటీలకు ఎంపిక చేశారన్నారు. వీరికి ఈ నెల 10 నుంచి 20 వరకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహిస్తారని, ప్రతిభ చూపిన వారు నియోజకవర్గ స్థాయికి ఆటల పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కల్పన, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, మన్నెం రవణయ్య, హెచ్‌ఎం వెంకట్రావు, కార్యదర్శి హరినారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి బీఆర్ అంబేడ్కర్


అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా పట్టణం, మండలంలోని అన్ని సచివాలయాల్లో అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంతకాల చేసి,ప్రతిజ్ఞ బూనారు. ఈ సందర్భంగా స్థానిక 8వ సచివాలయాల్లో కౌన్సిలర్ సయ్యద్ రిజ్వానా ఖాలక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సామాజిక న్యాయానికి ప్రతి రూపంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని నిర్మిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గొప్ప నేత అని కొనియాడారు. జనవరి 19న విజయవాడలోని స్వరాజ్ మైదానంలో నిర్మించిన 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని సీఎం వైఎస్ జగన్ ఆవిష్కరిస్తున్నట్లు చెప్పారు. అంబేడ్కర్ విగ్రహా ఆవిష్కరణలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. జేసీఎస్ పట్టణ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌లు ఆర్ మాణిక్యరావు, పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, తమ్మినేని సుజాత, దేవకి సత్యావతి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే సామాజిక న్యాయం

కనిగిరి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరిగిందని ఎంపీపీ దంతులూరిప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి అన్నారు. మండలంలోని వంగపాడు పంచాయతీలో సమతా సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ, ఎంపీపీ మాట్లాడుతూ ఈనెల 19న విజయవాడలో జరిగే అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యానికి రక్ష


సీతారాంపురంలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ అచ్చంనాయుడు


చెన్నపునాయునిపల్లెలో వైద్యసేవలు పర్యవేక్షిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సీఎస్‌పురం(పామూరు): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పేదల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని ఎంపీడీఓ సీహెచ్ రామచంద్రరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య అన్నారు. మండలంలోని చెన్నపునాయునిపల్లె ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం సర్పంచ్ యనమల పెద్దసుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా కార్పొరేట్ వైద్యసేవలను పేదల దరిచేర్చారన్నారు. జిల్లాకో వైద్యశాలను ఏర్పాటు చేస్తూ మెరుగైన వైద్యాన్ని పేదల దరి చేర్పుతున్నారన్నారు. స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ హోమద్యుతి, డాక్టర్ మహేష్ 309 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీచేశారు. హ్యూమన్‌రైట్స్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ షేక్.గౌస్, పీస్ బుర్రి గురవయ్య, షేక్ రసూల్, హెచ్‌ఈఓ ఆవుల మురళి, ఎంఎల్‌హెచ్‌పీ శశివర్ధని, ప్రసన్న, వీబైలు సర్పంచ్ వెంగళరావు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో పేదలకు మెరుగైన వైద్య సేవలందుతున్నాయని ఎంపీడీఓ కె.లలిత, వైద్యాధికారి సందీప్ పేర్కొన్నరు. మండలంలోని సీతారాంపురం సచివాలయాంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉడుముల వెంకటయ్య, భాను తేజస్వి, హెచ్‌ఎం పద్మావతి, డాక్టర్ చంద్రశేఖర్, కార్యదర్శి శ్రావణ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

మద్రిపూడి: ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ ఎస్.సుదీప తెలిపారు. మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్షా రెండో విడత కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారులు, సాయి సుచరిత, తేజ, పంచాయతీ సెక్రటరీ ఆరీఫా, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, 108, 104 సిబ్బంది పాల్గొన్నారు.

సింగరాయకొండ: స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 45 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు చేసినట్లు డాక్టర్ వంశీధర్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్యకృష్ణ మాట్లాడుతూ మహిళలు గర్భవతులుగా ఉన్నప్పుడు ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు పాటించాలని ముఖ్యంగా సకాలంలో టీకాలు వేయించుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, రక్తహీనత లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. గర్భిణులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: ప్రజా ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డిలు అన్నారు. మండలంలోని వంగపాడు సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని మంగళవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం మాట్లాడుతూ ప్రభుత్వం పేద వర్గాలకు ఆరోగ్య భరోసా కల్పించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఏఓ ఫ్రాన్సిస్ బాబు, నాయకులు సిద్దారెడ్డి, శ్రీహరిరెడ్డి, కొండయ్య, రావుల పల్లి తిరుపతయ్య, నరా వెంకటరెడ్డి పాల్గొన్నారు. అనంతరం వైద్యులు పలువురికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

OFFICE OF RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
Ground & 1st Floor, 31-31-21, Saibaba Street, Narayan Bhawan, Daba Gardens, Visakhapatnam - 530 020

FORM - 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No.46 of 2020 in OA No.200 of 2018
Union Bank of India (e-Andhra Bank), Kandukur Branch, Prakasam District
Versus
M/s. N.H.Motors Pvt. Ltd. & others
To
(CD 1) M/s. N.H.Motors Pvt. Ltd., rep by its Managing Director Sri Kandra Hari Babu, D.No.276-11, Dr.Sadnanda Rao Complex, Beside Vignan Bharathi College, Chirala
(CD 2) M/s. N.H.Motors Pvt. Ltd., rep by its Managing Director Sri Kandra Hari Babu, O.V.Road, Kandukur
(CD 3) Sri Kandra Hari Babu, S/o K.Narasaiah, D.No.10-2-72, Chuttugunta, Anandapuram, Kandukur
(CD 4) Sri Kandra Narasaiah, S/o K Kondaiah, D.No.10-2-72, Chuttugunta, Anandapuram, Kandukur

Whereas in execution of Recovery Certificate dated 19.10.2020 in O.A.No.200 of 2018 for Rs.3,96,40,000/- in OCC along with future interest @ 12.55 p.a. with monthly rest and Rs.76,83,000/- in Term Loan Account along with future interest @ 12.05% p.a. with monthly rests in totaling of Rs.4,73,23,000/- from 06.02.2018 to realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims of liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTIES
SCHEDULE-B

1. Registered Sale Deed No.1800/2005 dated 27.05.2005
A Vacant site in an extent of 2797 square feet or 310 7/9 square yards or 261.06 square meters on the northern side out of a total extent of Ac 01.74 cts covered by Survey No.600/2-B in the village of Kandukur, Kandukur Municipality, Prakasam District and bounded as follows: **East:** Land sold by the Vendors earlier - 97'6", **South:** Land shown in Item No.2-9", **West:** Cannel existing in Vendors site-86", **North:** OV Road-5'9". Total being 678 square feet or 75 3/9 square yards of Vacant land. **Item No.2: East:** Some site purchased by kandra Lakshmibaymamma from Gattammaneni Subba Rao and land belongs to S.Lakshmi and R.Parvathi-79'3". **South:** Cannel-21'9", **West:** Cannel existing in Vendors site-81'6", **North:** Some part land sold to Vendee shown in Item No.1-31'. Total being 2119 square feet or 235 4/9 square yards of Vacant land.

2.Registered Sale Deed No.365/2005 dated 16.02.2005
Land in an extent of 2855 sq.feet or 317 2/9 sq.yards or 266.46 sq.meters out of full extent of Ac 1.74 cts out of which an extent of Ac 0.57 3/4 cts laid into plots and the remainder in an extent of 283 3/9 square yards given to Donee, covered by Survey No.600/2-B situated in Kandukur Village and Municipality, Kandukur, Prakasam District and **bounded by: East:** Land belongs to S Lakshmi and R Parvathi-57', **South:** Land belongs to S Lakhsmi and R Parvathi-22', **West:** Land belongs to Kandra Haribabu-71'6", **North:** OV Road -9"

3.Registered Sale Deed No.230/2005 dated 30.01.2005
A vacant site in an extent of 1080 square feet or 120 square yards or 100.8 square meters covered by Survey No.600/2-B in the village of Kandukur, Kandukur Municipality, Prakasam District and bounded as follows: **East:** Land belongs to Kandra Lakshmibayamma-99', **South:** Land belongs to Vendors-22', **West:** Land belongs to Vendors-97'6", **North:** No Boundary.

4.Registered Sale Deed No.289/2005 dated 08.02.2005
Land in an extent of 2550 sq.feet or 283 3/9 sq.yards or 237.99 sq.meters out of full extent of Ac 1.74 cts out of which an extent of Ac 0.57 3/4 cts laid into plots and the remainder in an extent of 283 3/9 square yards given to Donee, covered by Survey No.600/2-B situated in Kandukur Village and Municipality, Kandukur, Prakasam District and **bounded by: East:** Land belongs to S Lakshmi and R Parvathi, **South:** Land belongs to S Lakhsmi and R Parvathi, **West:** Land belongs to K Haribabu, **North:** OV Road.

5.Registered Sale Deed No.1261/2013 dated 15.04.2013
A vacant site in an extent of Ac.1.62 cts or 7851 square yards covered by Survey No.326, 326/1 and 382 in the village of Kanumalla Village, Singarayakonda Mandal, Ongole, Prakasam District and bounded as follows: **East:** Land belongs to Vendors left for 25 feet road to NH-5 side, **South:** Land belongs to Pigili Malakondaiah and others, **West:** Land belongs to Rai Kondaiah and others, **North:** Land sold to Kandra Haribabu today.

6.Registered Sale Deed No.960/2003 dated 12.05.2003
Land with building bearing Door No.10-2-73(1) covered by Assessment No.9422 and SC No.HSC No/5293 and 5297 situated in 10th Ward, Kotareddy Nagar in 2nd Block, Kandukur Town and Municipality, Prakasam District and bounded as follows: **East:** Compound wall existing at the Municipality road boundary-60'6", **South:** Compound wall of Yellamanda, son of Divihi Mallayya-71' **West:** Land belongs to Marella Ramu - 52', **North:** Compound wall at the schedule property bounding Municipality Road-10'8"


(Given Under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 21st November, 2023)

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer - II
Debts Recovery Tribunal, Visakhapatnam

వ్యాధులపై అప్రమత్తత అవసరం

సీఎస్‌పురం(పామూరు): జీవాలకు సోకే వ్యాధులపై పోషకులు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ పశువైద్యాధికారి టి.అమృత, వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్.బుజ్జి అన్నారు. మండలంలోని కోవిలంపాడులో జాతీయ సేవాపథకంలో భాగంగా మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్ ఇన్‌చార్జి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.జనార్దన్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. కళాశాల డీన్ డాక్టర్ నున్నా త్రిమూర్తులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి ముందస్తు సంబరాలు


మార్కొండాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో భోగిమంటలు

పామూరు: స్థానిక కేజీబీవీ విద్యాలయంతో పాటు మండలంలోని మార్కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన ముగ్గులు, నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వేడుకలను కేజీబీవీ ఎస్‌ఓ కటకం సజన, జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం చావా శ్రీనివాసులు పర్యవేక్షించగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మవరంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

మద్రిపూడి: మండలంలోని ధర్మవరం గ్రామ సచివాలయం వద్ద వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గ్రామసభ మంగళవారం నిర్వహించారు. పలువురికి సర్పంచ్ గంగిరెడ్డి రమణారెడ్డి చేతులమీదుగా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ కొండపి నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు శ్రీనివాసులు, కాకర్ల వైద్యాధికారి తేజ, సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ సుకుర్ పాల్గొన్నారు.

పోటీలను విజయవంతం చేయాలి

వెలిగండ్ల: ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ టి.సుకుమార్ అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్ నుంచి బస్టాండ్ కూడలి వరకు ఆడుదాం ఆంధ్రా ర్యాలీ నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్ పోటీల్లో పురుషులు, స్త్రీల విభాగాల నుంచి 120 జట్లు తలపడతాయన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన జట్లు నియోజకవర్గంలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంఈఓ-2 దేవిరెడ్డి రామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

13 నుంచి ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలంలో 2022–23లో చేపట్టిన ఉపాధి హామీ పనులపై ఈనెల 13వ తేదీ సాయంత్రం 3 గంటలకు మండల పరిషత్ కార్యాలయం ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ 27వ తేదీ నుంచి జనవరి 12 వ తేదీ వరకు నిర్వహించిన సామాజిక తనిఖీలో గుర్తించిన అంశాలపై ప్రజావేదికలో చర్చిస్తామని, ప్రజాప్రతినిధులు, జాబ్ కార్డుదారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ఒంగోలు మెయిన్-II బ్రాంచ్
నెల్లూరు బస్టాండు ఎదురుగా, జి.ఎస్.టి. రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా. ఫోన్: 9491304364

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం"గా సూచించబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీ ముచ్చు వెంకట రమణయ్య, తండ్రి: సింగయ్య,** 7-2-119, ఈస్ట్ యాదవ పాలెం, కందుకూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523105 **మరియు హామీదారు: శ్రీ ముచ్చు శ్రీనివాసులు, తండ్రి: సింగయ్య,** గోపాల నగరం, కందుకూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523105 వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ.5,06,090.98/- (అక్షరాల ఐదు లక్షల ఆరు వేల తొంభై రూపాయలు మరియు తొంభై ఎనిమిది పైసలు)** + ఖర్చులను కలిపి మొత్తంను సదరు నోటీస్ తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది **04.09.2023 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13, సబ్-సెక్షన్ (4) కు అనుబంధమైన సదరు రూల్ 8&9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని తేది **06-01-2024** న స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత & హామీదారులకు, ప్రజానీకానికి తెలియచేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత & హామీదారు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి చెల్లించవలసిన బకాయి **రూ.5,06,090.98/- (అక్షరాల ఐదు లక్షల ఆరు వేల తొంభై రూపాయలు మరియు తొంభై ఎనిమిది పైసలు)** + తదుపరి వడ్డీ, ఖర్చులు వగైరా మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

ప్రకాశం జిల్లా, కందుకూరు సబ్-రిజిస్ట్రేషన్ ఆఫీస్, కందుకూరు మున్సిపాలిటీ, కందుకూరు టౌన్, సర్వే నెం.761, వార్డు నెం.7, బ్లాక్ నెం.2, గోపాల్‌నగర్. 1298 చ॥అ॥లు లేదా 18 గాదీస్ 2 చ॥అ॥లు లేదా 144.2/9 చ॥గ॥లు స్థలం లేదా 120.588 చ॥మీ॥ల స్థలంలో డోర్ నెం. 7-2-117, అసెస్‌మెంట్ నెం. 1033010629 గల ఆర్‌సిసి బిల్డింగ్ -536 చ॥అ॥, బాత్‌రూమ్ - 50 చ॥అ॥లు. హద్దులు: తూర్పు: కాకు కొండయ్య స్థలానికి ఆనుకుని ఉన్న ఈ ఆస్తి సొంత ప్రహరీ గోడ - ఈ వైపుగా 21'6", దక్షిణం: ముచ్చు శ్రీనివాసులు యొక్క ఇల్లు మరియు స్థలం - ఈ వైపుగా 59', పడమర: 9' వెడల్పు బజారుకు ఆనుకొని ఉన్న ఈ ఆస్తి సొంత ప్రహరీ గోడ - ఈ వైపుగా 21' 9", ఉత్తరం: సెల్లర్స్ యొక్క మిగతా ఇల్లు మరియు స్థలంను ఆనుకొని ఉన్న ఈ ఆస్తి సొంత ప్రహరీ గోడ- ఈ వైపుగా 59'.

తేది: 06.01.2024, ప్రదేశం: ఒంగోలు
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్